క్లుప్తంగా

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఆగస్టు 10, 11తేదీల్లో భువనగిరి పట్టణంలో జ నిర్వహించనున్న ఆవాజ్ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆవాజ్ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎండీగౌస్, యూసుఫ్, ఇమామ్ పాషా, షాబుద్దీన్, షేక్ ఉమర్, యాకూబ్, అబ్దుల్ ఉస్మాన్, అబ్దుల్ రెహమాన్, రషీద్, ఎండీ జహంగీర్, ఇమ్రాన్ ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ


ఎస్ఐ పాండు

మోటకొండూర్: మండల ఎస్ఐగా పాండు ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. చైతన్యపురి పీఎస్ లో విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ తేజంరెడ్డి హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీకి బదిలీపై వెళ్లారు.

ఆత్మకూరు(ఎం): మండల ఎస్ఐగా ఎస్. కృష్ణయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ దొమ్మేటి నాగరాజు బాలాపూర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నాగరాజును పలువురు సన్మానించారు.

ఎస్ఐ శివనాగప్రసాద్‌కు సన్మానం

భువనగిరి క్రైమ్ : భువనగిరి రూరల్ ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై నాగోల్‌కు వెళ్తున్న శివనాగప్రసాద్‌ను ఆదివారం ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నారాయణ, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


నియామకపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని అంతమ్మగూడెం గ్రామంలో ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, లక్ష్మయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వస్పరి రాకేశ్, ఉపాధ్యక్షుడిగా వస్పరి నరేందర్, వల్లూరి నవీన్, ప్రధానకార్యదర్శిగా రావుల వినోద్, సహాయకార్యదర్శిగా గుమ్మి పవన్‌రెడ్డి, కోశాధికారిగా సుర్కంటి రాంచంద్రారెడ్డి, బీజేవైఎం అధ్యక్షునిగా గుమ్మి ఇంద్రవర్ధన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడిగా నెట్టు మణికంఠ, బాలకృష్ణ, లింగయ్య, విక్రమ్, రఘు, సాయిరెడ్డి, శ్రీశైలం, వినయ్, శ్రీకాంత్, వంశీ, యోగి, నిరంజన్‌రెడ్డి, నవీన్, నాగరాజు, గణేశ్, జంగారెడ్డి, శివ ఎన్నికయ్యారు. కిసాన్‌మోర్చా మండల కన్వీనర్‌గా సుర్కంటి భూపాల్‌రెడ్డి, సభ్యులుగా గుమ్మి దామోదర్‌రెడ్డి, బీజేవైఎం మండల కార్యవర్గ సభ్యుడిగా వస్పరి తరుణ్ ఎన్నికయ్యారు.

బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా నరేష్



యాదగిరిగుట్ట: బీజేపీ ఓబీసీ మోర్చా యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడిగా సీనియర్ కార్యకర్త మందోజు నరేష్‌ను నియమిస్తూ బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మా ట్లాడు తూ బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

యోగా ధ్యానమందిర్ ద్వితీయ వార్షికోత్సవం

చౌటుప్పల్ : మండల పరిధిలోని స్వాముల వారి లింగోటం గ్రామంలో సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా ధ్యానమందిర్ ద్వితీయ వార్షిక వేడుకల ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెండేళ్లుగా సేవలందిస్తున్న యోగా శిక్షకులు పాలకూర్ల పాండును ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోమ శ్రీనివాస్‌రెడ్డిని సత్కరించారు. అదే విధంగా మాజీ జెడ్పీటీసీ సోమ జనార్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాపురం గంగాధర్, బాతరాజు లింగస్వామి, రాచకొండ శ్రీనివాస్, గోద గోవర్ధన్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళం అందజేత

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో పునర్నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పంజాల వెంకటేష్‌రేణుక దంపతులు రూ.53 వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో శివాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

గుండాల : ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి సోమన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సంస్థాన్ నారాయణపురం : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. అనంతరం విద్యనేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య, వెంకటరామిరెడ్డి, జెన్ల ఉద్దీన్, లింగయ్య, నర్సయ్య, పాండు, భిక్షపతి, రామకృష్ణ, ధనమూర్తి, మురళి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో ఆదివారం వంకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2002-03 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం పార్థసారథి, నర్సింహాచారి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అరుణలను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిద్దగోని లింగస్వామి, నర్సింహ, మహేందర్, సైదులు, కుమార్‌యాదవ్, మహేందర్, గీత, సంపత్, రాధ, రోజా పాల్గొన్నారు.

ముక్తాపూర్‌లో..

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 1994-99 ఐదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభావతి, శ్రీనివాస్‌రెడ్డి, గొలనుకొండ మల్లేశంలకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రుద్ర మహేశ్వరీ, పుట్టపాక నర్సింహ, ఉడుగు శ్రీకాంత్, కొండమడుగు శ్రీనివాస్, బందారు నరేందర్‌రెడ్డి, గొలనుకొండ వెంకటేశ్, కొండమడుగు కృష్ణస్వామి, సన్న శ్రీశైలం, సుదర్శన్, బాల్‌రెడ్డి, ధనశేఖర్‌రెడ్డి, కృష్ణ, లింగస్వామి, శ్రీకాంత్, రజిత, అనురాధ, రజనీ, బాలమణి, కవిత, వాణి, శారదా, పద్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని ముగ్దుంపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 2005-2006 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1998-99బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ముక్తాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో..

సంస్థాన్ నారాయణపురం:మండలంలోని గుజ్జ జెడ్పీ పాఠశాలలో పదవ తరగతి చదివిన 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, శ్రీరాముల్ రెడ్డి, శ్రీనివాస్‌రావు, విద్యాసాగర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట రూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


భూదాన్‌పోచంపల్లి : వంకమామిడి జెడ్పీ హెచ్‌ఎస్ పూర్వ విద్యార్థులు


చౌటుప్పల్ : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు


బీబీనగర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభం


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌బీఐ అధికారులు, తదితరులు

సాక్షి, సిటీబ్యూరో: తమ వినియోగదారులకు బీమా సేవలను మరింతగా అందుబాటులోకి తెచ్చే విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా లోని చౌటుప్పల్ మెయిన్ రోడ్‌లో తమ కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యాలయాన్ని ఎస్‌బీఐ రీజనల్ డైరెక్టర్ అభిషేక్ మజుందార్ ప్రారంభించారు. రాష్ట్రంలో జీవితబీమా విస్తరణకు దోహదపడేందుకు కార్యకలాపాలను మారుమూల ప్రాంతాలకు సైతం మరింతగా విస్తరించనున్నట్టు ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రెసిడెంట్, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ ఎం. ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్బీఐ లైఫ్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలపై దాడులను అరికట్టాలి


నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు

మోత్కూరు : ఆర్‌ఎంపి, పీఎంపీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరు మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌తో పాటు డీఎంహెచ్‌ఓ, ఆర్‌ఎంపీలపై దాడులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఆర్‌ఎంపీలపై దాడులు ఆపాలని కోరారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 1273 జీఓ ఇచ్చి ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ నేటి వరకు హామీని అమలు చేయలేదన్నారు. అనంతరం గ్రామీణ వైద్యుల మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గనగాని నర్సింహ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పురుగుల రమేష్, గౌరవ అధ్యక్షులుగా యాదవరెడ్డి, రఘువర్ధన్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి సుధాకర్, కార్యవర్గ సభ్యులు కోక భిక్షం, గణేష్, వెంకన్న, కార్యదర్శి సోమ లింగాచారి, చంద్రమౌళి, అశోక్ పాల్గొన్నారు.

● అజాగ్రత్తగా వెళ్తే అంతే సంగతులు..



గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి-సీతారాంపురం గ్రామ రోడ్డుపై కల్వర్టు పక్కన పెద్ద గుంత ఏర్పడింది. గుంత చుట్టూ ఎలాంటి ప్రమాద హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయలేదు. తాటి మట్టలను గుంతలో పెట్టి వదిలేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడు తున్నారు. రా త్రి సమయంలో ఏ మాత్రం అ జాగ్రత్తగా ఉన్న ప్రమాదానికి గురయ్యే అవకా శం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి


భువనగిరిరూరల్ : రోడ్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి రూరల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మాటూరి బాల్‌రాజు, సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. ఆదివారం మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్గత సీసీ రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. నమాత్‌పల్లి నుంచి తుక్కాపురం రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి ఎల్లంల వెంకటేశ్, మండల కమిటీ సభ్యులు జిట్టా అంజిరెడ్డి, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు సుర్వంగ ప్రకాష్, సీనియర్ నాయకులు బత్తిన్న దానయ్య గౌడ్, ఐతరాజు కిష్టయ్య, బీసబోయిన ముత్యం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియాన్ని శుభ్రం చేయాలి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని ఇండోర్ స్టేడియాన్ని శుభ్రం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలో ఉన్న ఇండోర్ స్టేడియం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం పెద్దపెద్ద చెట్లతో నిండిపోయిందని పిల్లలు ఆడుకోవడానికి వీలుగా లేదన్నారు. ఇండోర్ స్టేడియం ఆట స్థలాన్ని శుభ్రం చేసి ఆడుకునే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండెల ఎల్లయ్య, వనం రాజు, శాఖా కార్యదర్శి వల్దాస్ అంజయ్య, కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగించాలని వినతి

పట్టణంలోని ఒకటో వార్డు అర్బన్ కాలనీలో పార్కు స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని కోరుతూ ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యకక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ రియాజ్, తరుణ్, అజీమ్, బాబా, సంజయ్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

బొమ్మలరామారం : పీహెచ్‌సీలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆదివారం సీపీఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీబీనగర్ ఎయిమ్స్ వైద్యశాల రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్‌గా ఎంపిక చేసుకున్న వైద్య సేవలను విస్తరించడం లేదన్నారు. పీహెచ్‌సీలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, పున్నమ్మ, భారతమ్మ, నర్సమ్మ,పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలి

చౌటుప్పల్ : మండలంలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణలు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించారు. నిరుద్యోగుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఉద్యోగాలు ఇస్తున్న పరిశ్రమల యాజమాన్యాలు స్థానికులకు ఉపాధి కల్పించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, నరేష్, విజయ్‌కుమార్, రాకేష్, సుందర్, నవీన్, మధు, సాయి, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా విడుదల చేయాలి

మోత్కూరు : రైతు భరోసాను విడుదల చేయాలని రైతు సంఘం మోత్కూరు మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమైనా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయకుండా రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. వానాకాలం సాగు పనులు ప్రారంభమైన పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.7500ల పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.

● పొంచి ఉన్న ప్రమాదం


ఉపాధిహామీ బ్లాక్‌లో పెచ్చులూడుతున్న స్లాబ్ పైకప్పు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలోని ఉపాధిహామీ విభాగానికి సంబంధించిన గదిలో స్లాబ్ పైకప్పు పెచ్చులు ఊడి ఇనుప చువ్వలు తేలాయి. దీంతో ఉద్యోగులు భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో వర్షపు నీరంతా స్లాబ్‌పై నిలిచి కూలిపోయే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే భవనానికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


యాదగిరిగుట్ట : ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


భూదాన్‌పోచంపల్లి : జెండావిష్కరణ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ ఎదుట ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం శ్రీనివాస్ మాదిగ, బొడ్డు నర్సింగరావు మాదిగ, గంగారం అంజయ్య మాదిగ, సిల్వర్ అశోక్ మాదిగ, కాశపాక ఎల్లయ్య మాదిగ, గంగారం సామి మాదిగ, ముత్యాల వెంకటేశ్వర స్వామి వారి తర్వాత బుచ్చాల వెంకటేష్ మాదిగ, గంగారం మధు మాదిగ, నల్ల రేణుక మాదిగ, రాజు ఉన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు మంద శంకర్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి బూడిద జానీ, మండల అధ్యక్షుడు సుంచు ప్రేమ్, సీనియర్ నాయకులు భిక్షపతి, గోపి నాగరాజు, మాటూరి నవీన్, వద్దిగళ్ల రాజు, బూడిద నవీన్, బూడిద సింహాద్రి, బూడిద చంటి, బూడిద శివ, జంగా మచ్చి, బుగ్గ శివ, వద్దిగల్ల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, నకిరేకంటి నాగరాజు, గురుకు శివ, నల్ల స్వామి, కందాల దేవేందర్, నకిరేకంటి సతీష్, తలారి పరమేష్, బర్ల రవి, గాదె రాము, నర్సింహ పాల్గొన్నారు.

వలిగొండ : మండకేంద్రంతో పాటు మండలంలోని ప్రొద్దటూరులో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామ కృష్ణ, మండల అధ్యక్షులు పల్లెర్ల రామ్‌చంద్రమ్, దుబ్బ దానయ్య మాదిగ, సలిగంజి భిక్షపతి, కందుల అంజయ్య మాదిగ,సాయిని యాదగిరి, పవన్ కుమార్, పల్లెర్ల సహదేవ, పడమటి కిషన్, పల్లెర్ల ప్రసాద్, మల్లేష్, సురేష్, అరుణ్ కుమార్, రాకేష్, మనోజ్, ఎట్టయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆడెపు శ్రీనివాస్, పరమేష్, చిట్టిగల్ల నరసింహ, గంధమల్ల మధు, ఆడెపు వెంకన్న పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పెద్దల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. అలాగే మంద కృష్ణమాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని స్వీట్లు పంచిపెట్టారు. ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఊదరి వెంకటేశం, బోయ దేవేందర్,రాము, శ్రీకాంత్, శ్యాం, నరేష్, వెంకట్, బాబు, సంపత్, అరవింద్, వంశీ, పవన్, జోసెఫ్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిగారి బస్వయ్య, గోసుకొండ సంజీవరావు, నర్సింగ్‌రావు, జంగయ్య, సోమారం శంకర్, అమరేందర్, బస్వయ్య, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత


మోత్కూరు : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన జినుకల పాండు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తక్షశిల హైస్కూల్‌కు చెందిన 2002 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుమార్తె పేరిట రూ.20వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్, జయప్రకాశ్, మల్లేశ్, రవీంద్రాచారి, లింగస్వామి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి సురేష్ శనివారం రాత్రి మృతి చెందాడు. సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు ఆదివారం సురేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యూనియన్ జనరల్ సెక్రటరీ సీహెచ్. శంకర్‌రావు రూ. 10వేలు, నల్లగొండ బ్రాంచ్ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. మండలకేంద్రానికి చెందిన కొమ్ము కృష్ణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం బాల్య స్నేహితులు కృష్ణను పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, రవి, యాదగిరి, శంకర్, ఎర్ర నరేష్, ఉప్పు శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలీ కాలనీకి చెందిప పసునూరి సోని ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుల కోసం ఆదివారం పలువురు నాయకులు రూ.30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. బాలాజీ జిన్నింగ్ మిల్ యజమాని ఎగమాటి రాంరెడ్డి రూ.10 వేలు, సోమేశ్వర ఆర్‌ఎంసీ ప్లాంట్ యజమాని సభ్యుడు బిట్ల బాబు రూ.10 వేలు, రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లింగాల జైపాల్‌రెడ్డి రూ.5 వేలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎదుళ్ల సుధీర్‌రెడ్డి, ఎడమ నర్సిరెడ్డి, నర్సిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు. మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలను ఆదివారం మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్, గిరగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన నిరుపేద కార్మికుడు తాళ్లపల్లి వెంకటేష్‌కు ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రగాయాలయ్యాయి. పలువురు గ్రామస్తులు రూ. 16వేలను సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అశోక్ గౌడ్, సట్టు తిరుమలేష్, రాజు, జశ్వంత్, బీరయ్య, మధు, దిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

అర్చక సంఘం కమిటీ ఎన్నిక

రాజాపేట : దూపదీప నైవేద్య అర్చక సంఘంమండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మ కిషోర్, ఉపాధ్యక్షుడు వైరాగ్యం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నీలం కృష్ణ, కోశాధికారిగా తిరుక్కోవలూరు పాండురంగ స్వామి, సహాయ కార్యదర్శి నల్ల విష్ణులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రామకృష్ణ శర్మ, చెడిదీపు కృష్ణ, వెంకటేశం, వెంకటభాస్కర్, ఉపేంద్ర, అంబరీష్, పాండురంగం, సత్యనారాయణ, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో కంపెల్లి సోమయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదివారం బీజేపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, నాయకులు భీంరెడ్డి తిరుమల్‌రెడ్డి, గూడె మధుసూదన్, కొంపల్లి గణేష్, శివప్రసాద్, గుణగంటి అలేందర్, కొంపల్లి నర్సయ్య, చంద్రమౌళి, ఏడుకొండల్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి సన్మానం

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామ మాజీ ఎంపీటీసీ కొర్న నరేష్‌ను ఆదివారం తుర్కలశాపురం గ్రామ యువకులు ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య, వెంకన్న, రాజు, యాదగిరి, అనిల్, సాయికుమార్, రాజు, నాగరాజు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.